క్లుప్తంగా

శ్రీరంగనాథుని్న దర్శించుకున్న జడ్జిలు



రంగనాథస్వామి ఆలయంలో జడ్జిలు

పులివెందుల టౌన్ : స్థానిక శ్రీరంగనాథస్వామి ఆలయంలో శనివారం జమ్మలమడుగు, పులివెందుల సీనియర్ సివిల్ జడ్జి కవిత, జూనియర్ సివిల్ జడ్జి భార్గవిలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కృష్ణరాజేష్‌శర్మ వారి పేరుమీద అర్చనలు చేశారు. ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈఓ రమణ, పాలకమండలి సభ్యులతో ఆలయ విశిష్టతగురించి అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి ఉరుసు ఉత్సవాలు



మక్కాముస్కిన్‌వలి దర్గా

లింగాల : మండలంలోని పార్నపల్లె గ్రామంలో వెలసిన మక్కా ముస్కిన్‌వలి దర్గాలో ఆదివారం నుంచి ఉరుసు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని పార్నపల్లి ముస్లిం సోదరులు తెలిపారు. ఆదివారం గంధం, సోమవారం ఉరుసు, మంగళవారం కవాలి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాజీ సర్పంచ్ మోదుపల్లి రమేష్ గంధం రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. మూడవరోజు మంగళవారం కవాలీ పోటీలు ఉంటాయన్నారు.

వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోండి

కమలాపురం : నగర పంచాయతీ ప్రజలు తమ ఆస్తి పన్నులు ఈ నెలాఖరు నాటికి చెల్లిస్తే వడ్డీ మాఫీ వర్తిస్తుందని ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాముడు తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మార్చి నెలాఖరు నాటికి పెండింగ్‌లో ఉన్న ఆస్తి, కరెంట్ పన్నులు ఏక మొత్తంలో చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆస్తి పన్నులు చెల్లించాలని ఆయన కోరారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



ఆసుపత్రిలో గురప్పకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ హాజీగౌస్

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలం దొడియం గ్రామానికి చెందిన గురప్ప అనే వృద్ధుడు 4 రోజుల నుంచి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ ఎస్.ఆర్.హజీగౌస్ శనివారం కడప రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి గురప్పకు రూ.3 వేలు పింఛన్‌ను అందించాడు. దీంతో గురప్ప వలంటీర్‌ను అభినందించాడు.

రేపు టెంకాయల వేలం పాట

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మ గూడూరు దేవస్థానంలో సోమవారం టెంకాయల వేలంపాట నిర్వహిస్తున్నట్లు చైర్మన్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకాలమ్మ ఆలయానికి సంబంధించి టెంకాయల వేలంపాటలో పాల్గొనే వారు రూ.50 వేలు డిపాజిట్ చేసి పాల్గొనాలన్నారు. వేలంపాట దక్కించుకున్న వారికి ఏడాది వరకు సమయం ఉంటుందన్నారు. వివరాలకు 8247579716, 8919189323, నెంబర్లను సంప్రదించాలన్నారు.

పేదింటి కల సాకారం

వేంపల్లె : పేదింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని చింతలమడుగుపల్లి ఎంపీటీసీ పఠాన్ రహంతుల్లా తెలిపారు. శనివారం సచివాలయం 8లో జగనన్న హౌసింగ్ కాలనీలోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన అందజేసి మాట్లాడారు. నవరత్నాల్లోని ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు.

రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ

చెన్నూరు : మండలంలోని తొమ్మిది రైతు భరోసా కేంద్రాలలో రబీ 2023–2024 సంవత్సరానికిగాను సామాజిక తనిఖీ రైతు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతోందని మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి తెలిపారు. శనివారం చెన్నూరు–3, గుర్రంపాడు, చిన్నమాచుపల్లి రైతు భరోసా కేంద్రాలలో రైతులకు సంబంధించి గ్రామసభ ఏర్పాటు చేశారు. 8వ తేదీన తుది జాబితాను ప్రదర్శించడం జరుగుతుందన్నారు, అన్ని రైతు భరోసా కేంద్రాలలో సోమవారం గ్రామసభ ఏర్పాటుచేసి రైతులకు చేసినవి, చేస్తున్న పనులతో పాటు రైతు సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు.

రెండు చుక్కలతో అంగ వైకల్యాన్ని నిర్మూలిద్దాం



నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని సూచించే పోస్టర్

కమలాపురం : మీ చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించండి అంటూ దేశ వ్యాప్తంగా పల్స్‌పోలియో నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. భావి భారత పౌరుల్లో అంగ వైకల్యాన్ని సమూలంగా నిర్మూలించడానికి ఈనెల 3వ తేదీ నుంచి మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిచనున్నారు. ఆదివారం ఉదయం 7 గంటలకే పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. పెద్దచెప్పలి పీహెచ్‌సీ పరిధిలో 3688 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు వైద్యాధికారిణి జ్ఞాన ప్రసూన తెలిపారు. 4 రూట్లలో 40 సెంటర్లలో 170 మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు ఆమె తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో 4 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించామన్నారు. 4 రూట్ వెహికల్స్‌తో పాటు ఒక మొబైల్ టీం, ఒక మెడికల్ ఆఫీసర్ టీం తిరుగుతుంటారన్నారు. 3వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తామని, 4, 5వ తేదీలలో ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తామన్నారు. తల్లిదండ్రులు మీ 5 ఏళ్ల లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 7589 మంది 0–5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు ఎంపీహెచ్‌ఈఓ సతీష్‌కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా 57 పోలింగ్ బూతులు, ఆరు రూట్‌లు కాగా అదనంగా నాలుగు సెంటర్లను బస్టాండు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం, మంగళవారాలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి పల్స్ పోలియో చుక్కలు వేస్తారన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

లింగాలలో..

లింగాల : మండల వ్యాప్తంగా 3599 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు వైద్య సిబ్బంది ఏర్పాట్లను చేశారు. 32 పోలింగ్ బూతులు, ముగ్గురు రూట్ సూపర్‌వైజర్లు, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి 128 మంది వ్యాక్సినేటర్లను ఏర్పాటు చేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుభాషిణి తెలిపారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పల్స్ పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని, 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి వారి తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. సోమవారం ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు ఇంటింటా తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జమ్మలమడుగు : మహాత్మా జ్యోతిరావు పూలే సాంఘీక సంక్షేమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు అని కన్వీనర్, ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం రామిరెడ్డిపల్లె రహదారిలో ఉన్న పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జమ్మలమడుగు, కమలాపురం బాలుర, వనిపెంట, తొండూరు బాలికల సాంఘీక సంక్షేమ పాఠశాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. అర్హులైన వారు ఫొటోతో పాటు ప్రాథమిక వివరాలు, ఆన్‌లైన్‌లో వంద రూపాయలు చెల్లించి దరఖాస్తులను తీసుకుని ఈనెల 31వ తేదీలోపు సమర్పించాలన్నారు. దరఖాస్తులను స్వీకరించిన వారికి ప్రవేశ పరీక్షల తేదీ వివరాలను ఫోన్‌ల ద్వారా తెలుపుతామన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉచిత వసతి, యూనిఫాం, నోట్, టెస్టు పుస్తకాలను ఉచితంగా ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని బీసీ విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలతో మరింత లబ్ధి



సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : సంక్షేమ పథకాలతో పేదలు మరింత లబ్ధిపొందారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కలమల్ల గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని ప్రజలకు వివరించి అనంతరం వారి సమస్యలను తెలుసుకుని అక్కడే పరిష్కరించారు. రాబోయే ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపించాలంటూ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందించారన్నారు. సంక్షేమ పథకాలతో మంచి జరిగి ఉంటే తమను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో కలమల్ల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం



నూతన భవనానికి భూమిపూజ చేస్తున్న రీజనల్ మేనేజర్ పురుషోత్తంరెడ్డి

వీరపునాయునిపల్లె : మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని రీజనల్ మేనేజర్ పురుషోత్తంరెడ్డి తెలిపారు. శనివారం నూతన భవన నిర్మాణం పనులకు ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. కడప జిల్లాలో మొట్ట మొదటి గ్రామీణ బ్యాంకు శాఖ వీరపునాయునిపల్లె శాఖ అని అప్పటి నుంచి ఇప్పటి వరకు బ్యాంకు అభివృద్ధికి మండల ప్రజలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేమన్నారు. 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం శిథిలావస్తకు చేరుకోవడంతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఏటీఎం, లాకర్ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఈ రెండు సౌకర్యాలు కల్పించాలని ఖాతాదారులు ఆయనను కోరారు. ఆయన నూతన భవనం ప్రారంభోత్సవ సమయానికి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కడప రీజనల్ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటప్రసాద్, స్థానిక శాఖ మేనేజర్ నరేష్, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి



విద్యార్థులకు మానసిక ఒత్తిడిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సందీప్

పులివెందుల టౌన్ : విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి అన్న అంశంపై డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు సందీప్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం పట్టణంలోని రవీంద్రనాథ్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలంటే ముందుగా పరీక్షలు అంటే వచ్చే భయాన్ని వీడి ఆత్మస్థైర్యంతో ఉండాలని, విద్యార్థి పరీక్షలకు వెళ్లే ముందు మనసు ప్రశాంతంగా ఉండేలా తగిన సమయం నిద్రించాలని, జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు వ్యాయామం అవసరమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, సేవాసమితి అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరిశోధన క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు



వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో పాల్గొన్న డిగ్రీ విద్యార్థులు

వేంపల్లి : స్థానిక ఆర్‌ఎం కిసాన్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎస్.పాలగిరి గ్రామంలోని వ్యవసాయ పరిశోధన క్షేత్రాన్ని శనివారం పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. కళాశాల రసాయన శాస్త్రం అధ్యాపకులు నాగేంద్ర నేతృత్వంలో కెమిస్ట్రీ ఓనర్స్, హిస్టరీ హానర్స్ విద్యార్థులు సందర్శించారు. పరిశోధన కేంద్రంలో జరిగిన వర్క్ షాప్‌లో పాల్గొనడంతో పాటు అక్కడున్నటువంటి వివిధ ప్రయోగశాలలను సందర్శించి నేటి ఆధునిక కాలంలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న అనేక మార్పులను విద్యార్థులు తెలుసుకున్నారు. పరిశోధన కేంద్రం భారతదేశంలోని దాదాపు 16 రాష్ట్రాల్లో విస్తరించినట్లు నిర్వాహకులు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు, కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు ఓబుల్‌రెడ్డి, తెలుగుశాఖ విభాగాధిపతి నాగలక్ష్మి, గ్రంథాలయశాఖ అధిపతి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో పంట నమోదు జాబితా ప్రదర్శన



నల్లచెరువుపల్లి ఆర్‌బీకేలో పంట నమోదు జాబితాను ప్రదర్శిస్తున్న ఏఓ చెన్నారెడ్డి

వేముల : మండల వ్యాప్తంగా రబీలో సాగుచేసిన పంట వివరాలకు సంబంధించి పంట నమోదు జాబితాను ప్రదర్శించారు. మండలంలోని నల్లచెరువుపల్లె రైతు భరోసా కేంద్రంలో ఏఓ చెన్నారెడ్డి రైతులతో కలిసి జాబితాను ప్రదర్శించి మాట్లాడారు. ఈక్రాప్‌కు సంబంధించి సామాజిక తనిఖీ నిమిత్తం గ్రామసభ నిర్వహించామన్నారు. రైతులందరు పంట నమోదు వివరాలను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలుంటే ఈ నెల 5వ తేదీలోపు తెలియజేస్తే వాటిని సరిచేసి మార్చి 7వ తేదీ తుది జాబితా తయారు చేసేందుకు వీలుంటుందన్నారు. అనంతరం ఈక్రాప్ నమోదు చేసుకున్నట్లు రైతుల ఫోన్ నెంబర్లకు మెసేజ్ రూపంలో సమాచారం వస్తుందన్నారు. రబీ సీజన్‌లో మండల వ్యాప్తంగా 3679 మంది రైతులు అన్ని రకాల పంటలను 10,382 ఎకరాలకు పంట నమోదు చేశామన్నారు. అదేవిధంగా 3679 మంది రైతులకు గాను 3654 మంది రైతులకు ఈకేవైసీ పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఆర్‌బీకే ఇన్‌చార్జి నాగసుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

సేవా భావం అలవర్చుకోవాలి



ఆలయ ఆవరణాన్ని శుభ్రం చేస్తున్న జేఎన్టీయూ కళాశాల విద్యార్థులు

పులివెందుల రూరల్ : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని జేఎన్టీయూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణరెడ్డి, ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శేషమహేశ్వరమ్మలు అన్నారు. జాతీయ సేవా సమితి కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల జేఎన్టీయూ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రాగిమానుపల్లె, గంగమ్మచింతల ప్రాంతాల్లో స్వచ్ఛత శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా గంగమ్మచింతల ఆలయ ఆవరణలో ఆకులన్ని తొలగించి ఆలయ ఆవరణాన్ని శుభ్రపరిచారు. జాతీయ సేవా శిబిరంలో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారికి సేవా భావం అలవాటవుతుందన్నారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడటం వల్ల సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు లోకేశ్వర్‌రెడ్డి, ఉస్సేన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో పంటల నమోదు జాబితా

వీరపునాయునిపల్లె : రబీ సీజన్‌కు సంబంధించి పంట నమోదు జాబితాను మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో పెట్టామని మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు తెలిపారు. శనివారం ఉరుటూరు–2 సచివాలయంలో పంటల నమోదు జాబితాపై నిర్వహిస్తున్న గ్రామ సభను ఆయన పరిశీలించి మాట్లాడారు. పంటల నమోదుకు సంబంధించి జాబితా సిద్ధం చేసి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిచడం జరుగుతోందన్నారు. ఈ జాబితాలో రైతుకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

సేంద్రియ పోషక విలువలపై అవగాహన

పులివెందుల రూరల్ : పట్టణంలోని భాకరాపురం మహిళా రైతులకు సేంద్రియ పంటలు, పోషక విలువలపై ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీనీత, .సి.బాలనారాయణలు మాట్లాడుతూ రైతులకు సేంద్రీయ పోషకాలు అందించిన భూమిలో సూక్ష్మజీవులు పెరిగి సారవంతమై మంచి పంటలు పండుతాయన్నారు. భూమి గుల్లబారితే వేరు, నీరు, గాలి చక్కగా అందుతాయన్నారు. జీలుగా పిల్లపెసర, జనుము పెంచి దున్నడం వల్ల భూమి సారవంతమై మంచి పంటలు పండుతాయన్నారు.

మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం

పులివెందుల టౌన్ : స్థానిక 4వ వార్డులోని సియోనుపురం సచివాలయ పరిధిలోని గాంధీనగర్ బూత్‌లో వైఎస్సార్ సీపీ సంబంధించిన మేము సిద్ధం..మా బూతు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ కన్వీనర్లు హాల్ గంగాధర్‌రెడ్డి, హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జిలు పాల్గొని బూత్ కమిటీలోని కన్వీనర్లకు, బూత్ కమిటీ సభ్యులకు ఎన్నికల్లో చేయాల్సిన విధివిధానాలను దిశా నిర్దేశం చేశారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ పరీక్షలు

పులివెందుల టౌన్ : పట్టణంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైఎస్‌వీఆర్‌ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నారాయణ కళాశాల, శ్రీసాయిచైతన్య జూనియర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించగా ఇందులో మొత్తం విద్యార్థులు 792 మంది హాజరు కావాల్సి ఉండగా అందులో 24 మంది గైర్హాజరయ్యారు.

రోడ్డు పనులకు భూమిపూజ



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : కాంపల్లి పంచాయతీ పరిధిలోని వెంకట్రాంపల్లి గ్రామంలో శనివారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి రోడ్డు పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని కాంపల్లి, వెంకట్రాంపల్లి, ఇప్పపెంట, అగ్రహారం తదితర గ్రామాల మీదుగా ఎన్టీపీసీ వద్దకు చేరుకునే రోడ్డును రూ.2 కోట్ల 97 లక్షలు పీఎంజీవైసీ నిధులతో నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడా ప్రభాకర్ రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ మండల కన్వీనర్ గుత్తి రెడ్డి శ్రీనివాసులరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కష్టయ్య, మైనార్టీ బోర్డ్ డైరెక్టర్ ఇదాయతుల్లా, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

వీరపునాయునిపల్లె : మండలంలోని అలిదెన ఓబాయపల్లె గ్రామంలో ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ ప్రతిష్ఠకు హాజరైన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డితో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయానికి ఎమ్మెల్యే రూ.50 వేలు విరాళం అందజేశారు.

గంగమ్మ జాతర పోస్టర్ల ఆవిష్కరణ

చింతకొమ్మదిన్నె : మండలంలోని గంగమ్మతల్లి జాతర పోస్టర్లను శనివారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి.. పొలతల క్షేత్రం పోస్టర్ల..

పొలతల శైవ క్షేత్రంలో ఈనెల 7వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన గోడ పత్రాలను శనివారం కడప నగరంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ఆవిష్కరించారు.

టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : మండలంలోని అలిదెన ఓబాయపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శనివారం మాజీ సర్పంచు వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి సమక్ష్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొలతల మహేష్, గౌతమ్, మంద గంగాధర, గంగన్న వారి అనుచరులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువాలతో ఆహ్వానించారు. పార్టీ భలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ ఎప్పటికీ మీకు అండగా ఉంటుందని వారికి సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, అనిమెల సర్పంచు నరేష్ రెడ్డి, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మండల ఇన్‌చార్జి, జడ్పీటీసీలు

వేముల : మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డిలు తెలిపారు. శనివారం వేములలో మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలస్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఉన్న ప్రతిభ బయటపడుతుందన్నారు. ఈ పోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన వారికి రూ.15వేలు, ద్వితీయ స్థానం రూ.10వేలు, తృతీయస్థానం రూ.5వేలు చొప్పున ఎంపీపీ చల్లాగంగాదేవి నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు వెంకటనారాయణ, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

భక్తుల కొంగు బంగారం ఆవులస్వామి



ఆవులస్వామి జీవసమాధి



ఆలయ సన్నిధిలో వేపచెట్టుకు భక్తులు కట్టిన ముడుపులు

లింగాల : మండలంలోని అంబకపల్లెలో వెలసిన అవధూత శ్రీ ఆవులస్వామి ఆరాధనోత్సవం ఆదివారం నిర్వహించనున్నారు. ప్రతిఏటా మహాశివరాత్రికి ముందు వచ్చే ఆదివారం ఆరాధనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా సాగుతోంది. ఆలయ కమిటీ చైర్మన్ తేజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిచనున్నారు. 100 సంవత్సరాల క్రితం మారెమ్మ, మారెప్పలకు జన్మించిన కనిష్ట పుత్రుడు ఆవులస్వామి గ్రామంలోని ఆవులను కాస్తూ భూత, భవిష్యత్తు, వర్తమానాల గురించి ప్రజలకు వివరించేవాడన్నారు. గాలి, గ్రహాల వంటి పీడలను వదిలించేవాడని అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామంలో విషకీటకాల భారినపడ్డ ప్రజలను కాపాడేవాడని గ్రామ పెద్దలు తెలిపారు. ఆయన దిగంబరిగా తిరుగుతూ ఒంటిపై ఎప్పుడూ చమురులాగా జిడ్డు కారుతూ ఉండేదన్నారు. తనను గ్రామంలోని ఒక స్థలంలో జీవసమాధి చేయాలని ఆయన గ్రామ ప్రజలను కోరగా ఆయన విజ్ఞతి మేరకు జీవసమాది చేసి చిన్న పాటి ఆలయాన్ని నిర్మించారు. ఆవులస్వామి జీవసమాధి అయిన తర్వాత ప్రతి ఆదివారం భక్తులు వందలాదిగా ఆలయానికి తరలివస్తున్నారు. క్రిమికీటకాల భారినపడ్డ వారికి స్వామి వారి పచ్చి కొబ్బెర, సమీపంలోని గంగమ్మ దేవాలయం వద్ద ఉన్న వేప చెట్టు ఆకులు ప్రసాదంగా ఇస్తారు. దీంతో క్రిమికీటకాల వల్ల శరీరంలో చేరిన విషం కరిగిపోయి కోలుకుంటున్నారని ఇక్కడి ప్రజల నమ్మకం. అదేవిధంగా మహాశివరాత్రి ముందు వచ్చే ఆదివారం జాగరణ నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పులివెందుల, అనంతపురం జిల్లా ముదిగుబ్బ ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఆదివారం మండలవాసులే కాక పులివెందుల, వేముల, సింహాద్రిపురం, అనంతపురం జిల్లా, కర్ణాటక ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలిరానున్నారు.

ఆర్‌బీకేల్లో ఈ క్రాప్ జాబితాలు

వల్లూరు : 2023–24 రబీ సీజన్‌కు సంబంధించి ఈ క్రాప్ నమోదు ముసాయిదా జాబితాలు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో వున్నాయని, రైతులు తమ పేర్లు, పంట, విస్తీర్ణం వివరాలను పరిశీలించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సాయ జ్యోతి తెలిపారు. మండలంలోని తోల్లగంగనపల్లె ఆర్‌బీకేలో శనివారం రైతులతో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. మండలం మొత్తం మీద 12,002 ఎకరాల్లో శనగ, మినుము, నువ్వులు, వరి పంటలకు ఈ క్రాప్ నమోదయిందన్నారు. 3వ తేదీ వరకు ఈ క్రాప్ నమోదు ముసాయిదా జాబితాలు ఆర్‌బీకేల్లో అందుబాటులో వుంటాయన్నారు. ఏవైనా పొరపాట్లు వుంటే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు గానీ, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్‌లకు రాత పూర్వకంగా తెలిపాలన్నారు.